ఇల్లో, ఇక్కడ కొట్టుడ్ని పొడిచి పొగిడి కొట్టి, కొంత పని చెయ్యగూడదు! ఇట్లా అయితే వచ్చేది చెయ్యి దాటి పోతుంది. అలాగయితే ఎగిరి పోతాయి. మీ ఇష్టం.' అన్నాడు రాజా పొగరు గ్రక్కుతూ.

'బాబూ! పెద్దవాళ్ళే. ఒకమాట చెబుతాను, వింటావా?' అన్నారు రామ్మూర్తిగారు కన్నీళ్ళు కళ్ళల్లో మాటున దాచుకుంటూ.

'వినను వినమగాక వినను. ఆ ఎలక్షన్లలో నేనేగా అంత మోసం చేశాడు! ఇప్పుడు ఈ గొడవలు. ఇట్లా ఎంతో కాలం జరగదు. జాగ్రత్త!' అని గద్దిస్తూ వెళ్ళిపోయేడు రాజా.

రామ్మూర్తిగారు అయోమయంగా భార్య వంక చూశారు.

సీతామహాలక్ష్మమ్మ కన్నీరు చీర చెంగుతో తుడ్చుకుంటోంది.

'వెళ్ళండి, ఆ గొడవేమిటో చూసి ఇద్దరికీ నచ్చ చెప్పిరండి, అంది.'

రామ్మూర్తి చేతికర్ర తీసుకుని వీధిలోకి వచ్చేడు.

బావి దగ్గర ఎవ్వరూ లేరు.

వీధిలో పెద్ద గలాటా జరుగుతూంది.

జనం గుమిగూడి వున్నారు. అందరి ముఖాలలో ఆవేశకావేశాలు నిండి వున్నాయ్. వాతావరణం ఉద్రేక పూరితంగా వుంది.

ఆ జనం మధ్యలో చంద్రం నుంచుని గట్టిగా అరిచి రంకెలు వేస్తున్నాడు. అతని చేతిలో లావు పాటి కర్రగాలిలో ఊగుతూంది. ఎదురుగా వున్న రాజా నుంచుని వున్నాడు. అతను చంద్రం కంటే బిగ్గరగా అరుస్తున్నాడు. పొడుగాటి బాకాక్రరని పట్టుకుని కోపంతో ఊగిపోతున్నాడు రాజా. రక్తం వేడిగా పరుగులు తీస్తోంది నరాల్లో. ఏం రక్తపాతం జరుగుతుందోనని జనం గుండెలు ఉగ్గబట్టుకు వున్నారు.

'అదుగో రామ్మూర్తిగారు!'

'రామ్మూర్తిగారు వచ్చారు.'

ఒక్కసారిగా జనం దృష్టి అరుగుమీద నుంచుని వున్న రామ్మూర్తిగారి వైపు మళ్ళింది. అరుగు మీద నుంచుని గాజుకళ్ళతో చూస్తూ నుంచున్న రామ్మూర్తి కేసి ఉత్సుకతతో అనిమేషంగా చూస్తున్నారు.

ఒక్కసారి ఆవేశాలు చల్లారిపోయాయి.

చంద్రం తలవంచుకుని తన ఇంట్లోకి వెళ్ళిపోయాడు. ఉరిమిచూస్తూ రాజా నలుగురు అనుచరులతో తూర్పు వాడు వైపు వెళ్ళిపోయేడు. జనం చెదిరి పోయేరు. అదిగో అప్పుడు! రామ్మూర్తిగారు ఆ అరుగు దిగి నెమ్మదిగా గూడెం వైపు నడిచి వెళ్ళింది.

మరి కాస్సేపట్లోనే వచ్చిన పదిమంది జనాన్ని వెంటపెట్టుకుని ఆయన వెనుకనే వచ్చేడు. అప్పుడు చంద్రం ఇంట్లో లేడు. రాజా ఎక్కడికెళ్ళాడో తెలీదు.

పలుగులూ, పారలూ, తట్టలూ పట్టుకుని బావి పూడ్చబోయేంతలో సీతామహాలక్ష్మి వచ్చి చెప్పింది. రామ్మూర్తి స్వయంగా పని చేయిస్తున్నారన్న సంగతి తెలుసుకుని చెప్పి, నోరూ మొహం కొట్టుకుని విహ్వలించింది, గుండెల్లో బాధ లావాలా పొంగగా.

ఆమె మాటలకి భయపడి నర్సింహ తన



